# భారతీయ రిజర్వ్ బ్యాంక్

www.rbi.org.in

ఆర్‌బిఐ/2009-10/142

డిబిఒడి. నం. లెగ్. బిసి. 37/09.07.005/2009-10
సెప్టెంబర్ 2, 2009

అన్ని వాణిజ్య బ్యాంకులకు
(ఆర్‌ఆర్‌బిలు మినహాయించి)

మహాశయా,

**బుద్ధి మాంద్యం, పాక్షిక పక్షవాతం, మానసిక మాంద్యం మరియు పలు అసక్తతలతో ఉన్న వ్యక్తుల క్షేమం కొరకు జాతీయ ట్రస్ట్ క్రింద నెలకొల్పబడిన స్థానిక స్థాయి కమిటీల, చట్టం, 1999 గురించి సమాచారాన్ని ప్రదర్శించడం**

దయచేసి ఖాతాదారుల సేవలపై మా మాస్టర్ ప్రకటన పత్రిక డిబిఒడి.నం. లెజ్. బిసి.9/09.07.006/200910,తేది జూలై 1 , 2009, యొక్క పేరా 11 తిలకించగలరు. అందులో మానసిక ఆరోగ్య చట్టం, 1987 క్రింద జిల్లా న్యాయస్థానం ద్వారా కాని లేదా బుద్ధి మాంద్యం, పాక్షిక పక్షవాతం, మానసిక మాంద్యం మరియు పలు అసక్తతలతో ఉన్న వ్యక్తుల క్షేమం కొరకు జాతీయ ట్రస్ట్ క్రింద నెలకొల్పబడిన స్థానిక స్థాయి కమిటీల, చట్టం, 1999 (ఇకపై మానసిక అసక్తతల చట్టం అని పిలువబడుతుంది) క్రింద కాని జారీచేయబడిన సంరక్షకత్వానికి సంబంధించిన ప్రమాణపత్రాన్ని, చట్టం క్రిందికి వచ్చే అసక్తతతో ఉన్న వ్యక్తుల చట్టపరైన సంరక్షకుల ద్వారా బ్యాంకు ఖాతాలను తెరవడం/లావాదేవీలు చేసే ఉద్దేశ్యాల కొరకు, విశ్వసించమని బ్యాంకులకు తెలియజేయడం జరిగింది. అసక్తత ఉన్న వ్యక్తి తల్లిదండ్రులు / బంధువులు ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేలా బ్యాంకులు వారి శాఖలకు సరైన మార్గదర్శనలు ఇచ్చేలా నిర్ధారించుకోమని కూడా బ్యాంకులకు తెలియజేయడం జరిగింది.

2. ఢిల్లీ ఉత్తమ న్యాయస్థానం ముందుకు ఒక కేసు వచ్చినప్పుడు, గౌరవనీయులైన న్యాయస్థానం ఇలా ఆదేశించింది-బ్యాంకులన్నీ వారి శాఖలు ఒక స్పష్టంగా అందిరికి కనిపించే ప్రదేశంలో ఈ క్రిందివి ప్రదర్శించాలని నిర్ధారించుకోవాలి (i) చట్టం( మానసిక అసక్తతల చట్టం) క్రింద ఉన్న సౌకర్యం గురించి అత్యావశ్యకమైన వివరాలు (ii) ప్రమాణపత్రం జారీచేయడానికి స్థానికస్థాయి కమిటీలను పక్షాలు సంప్రదించవచ్చని మరియు మానసిక అసక్తతల చట్టం క్రింద జారీచేయబడిన ప్రమాణపత్రం అంగీకరింపబడవచ్చని మరియు (iii) ఆ ప్రదేశంలో ఉన్న స్థానిక స్థాయి కమిటీల వివరాలు .

ఈసమాచారం స్థానిక భాషలో మరియు ఇంగ్లీషు/హింది ( లేదా రెండిటిలో) ప్రదర్శించాలని  న్యాయాస్థానం తదుపరి ఆదేశించింది.

3. న్యాయస్థానం యొక్క పైన పేర్కొనబడిన ఆదేశాలను ఖచ్చితంగా అనువర్తన చేయాలని బ్యాంకులకు సూచించడం జరుగుతున్నది. మానసిక అసక్తతల చట్టం యొక్క నిబంధనలను ఖచ్చితంగా అనువర్తన చేయాలని కూడా బ్యాంకులకు సూచించడం జరుగుతున్నది. స్థానిక స్థాయి కమిటీల వివరాలు, బుద్ధి మాంద్యం, పాక్షిక పక్షవాతం, మానసిక మాంద్యం మరియు పలు అసక్తతలతో  ఉన్న వ్యక్తుల క్షేమం కొరకు జాతీయ ట్రస్ట్ యొక్క వెబ్-సైట్‌లో  అంటే www.thenationaltrust.in అందుబాటులో ఉన్నాయని గమనించాలి.

భవదీయుడు,

(బి. మహాపాత్ర)

ఛీఫ్ జనరల్ మేనేజర్